# తుది మజిలీ

## మంగళా కందూర్




### ఈవారం ఆణిముత్యం

ప్రియదత్త పాఠకులకు, మామూలు కథలతోబాటు వారం, వారం నాటి-నేటి మేటి రచయితల కథ ఒక్కొక్కటిగా అందించ సంకల్పించాము. కథా రచన పట్ల అవగాహన పెంపొందించుకునే వారికి, కథా రచయితగా రాణించాలని ప్రయత్నించేవారికి ఈ కథలు మార్గదర్శకంగా, శిక్షణా పరికంగా ఉపయోగించగలవు.

ఈ వారం ప్రముఖ కథా రచయిత్రి మంగళా కందూర్ రచన 'తుది మజిలీ'.

-ఎడిటర్

సాయంత్రం ఏడుగంటలయినా, వేసవికాలం కాబట్టి ఇంకా చీకటి పడలేదు. గోపి ఇంకా రాలేదేమిటి చెప్మా అనుకొంటూ గౌరి వీధి తలుపు వద్దే నిల్చుంది.

ప్రతిరోజూ భర్త 6 గంటలకు వస్తే, టిఫిన్ తిని, కాఫీ త్రాగి కాస్త ఫ్రెష్ అయ్యాక ఇద్దరూ అలా ఓ గంట, గంటన్నర బయటికి వెళ్ళి రావడం, పైళ్లైన ఈ 6 నెలలుగా అలవాటు. వాళ్ళ ఈ దినచర్యకు అంతరాయం కలగడం సహించలేకపోతోంది గౌరి. రోడ్డు మీది ఇల్లు కాబట్టి. వీధిలో సందడి బాగానేవుంది. అన్ని సదుపాయాలుగల పెద్ద ఇల్లు, పైగా బ్యాంకుకు దగ్గర కాబట్టి తీసుకొన్నారు.

"గౌరీ లోపలికి రా, అలా తలుపువద్ద నుంచోడం బాగుండదు" అత్తగారు పిలిచారు.

"గోపి ఇంకా రాలేదు చూడండి. బాగా ఆలస్యం చేశారు ఇవాళ."

"నీవు తలుపువద్ద లేనంతమాత్రాన, ఇంటికొచ్చినవాడు లోపలికి రాకుండాపోడు. ఆ కిళ్ళీ బడ్డీవద్ద పిల్లకాయలు చూడు ఎలా చూస్తున్నారో తినేసేలాగ. అలా నిన్ను చూడటం నాకు నచ్చదు."

"బాగుందండి, వాళ్ళు చూస్తే నేనేం చేయను? నాలో తప్పుడాలోచనలు లేవు" లోనికొస్తూ అంది.

"మనలో లేకపోయినా, నలుగురికి అనుకోటానికి మనమెందుకు ఇవ్వాలి అవకాశం".

"మీరెప్పుడైనా నలుగురి గురించి ఆలోచించారా? అలా అనుకొని వుంటే, మామగారితో తెగతెంపులు ఎందుకు చేసుకొన్నారు? ఎవరి కోసం అలా చేశారు? మా పెళ్ళికిముందు మామగారు మా ఇంటికి వచ్చి, అతి దీనంగా తనస్థితి చెప్పుకొని, మీరు ఆయన్ని వదిలి వచ్చినందుకు ఎంతగానో బాధ పడ్డారు. ఆయని అడ్రసు ఇచ్చి, మిమ్మల్ని ఒప్పించి తన దగ్గరికి పంపమన్నారు కూడా. అప్పుడు నలుగురేమనుకొంటారన్న ఆలోచన ఏమయింది మీకు."


"నీకు తెలియని విషయాలు, ఎవరో ఏదో చెప్పగా విని, అభిప్రాయాలు ఏర్పరచుకోవద్దు."

"అంటే మీరు చేసిందే న్యాయం అంటారా?"

"ఔను, ముమ్మాటికి నేను చేసిందే కరెక్ట్. దాని ఫలితం కూడా మంచిగా వుంది. నేను నమ్మినదాన్ని నిర్భయంగా ఆచరించాను."

"మీ గురించి లోకులు ఎలా అనుకొంటున్నారో మీకు తెలుసా? వినలేక మేము సిగ్గుతో తలవంచుకోవలసి వచ్చింది."

చెంప చెళ్ళుమనేసరికి, తిరిగి చూసింది గౌరి చెంప తడుముకొంటూ. గోపి ఎర్రబడ్డ కళ్ళతో చూస్తూ, "గెటౌట్! నా యింటిలో వుండే అర్హత నీకు లేదు" అని హుంకరించాడు. అతని నవ్వు ముఖం మాత్రమే ఎరిగివున్న గౌరికి, ఈ ఉగ్రనరసింహావతారం భయం కలిగించింది. రెప్పవాల్చక కన్నీళ్ళతో అతన్ని చూడసాగింది.



**ఆవిడగారు కాదంటేనే....**

రస్నా యాడ్‌లో నటించి అందరి మన్ననలూ, ముఖ్యంగా పిల్లలను ఆకట్టుకున్న కరిష్మాకపూర్ కన్నా ముందు ఆ యాడ్‌లో నటించే అవకాశం కాజోల్ కొచ్చిందట. అయితే యాడ్స్‌లో నటించడానికి ముందు నుంచీ విముఖత చూపే కాజోల్, ఈసారి కూడా కాదనడంతో ఆ అవకాశం కరిష్మాకపూర్‌కొచ్చింది. ఈ విషయం గురించి ఆవిడగారినడిగితే ఏమంటుందో?

"గోపీ నీకేమైనా మతిపోయిందా? ఇంగిత జ్ఞానం వుండక్కర్లేదూ! చూడు ఆ లేత బుగ్గలు ఎలా కందిపోయాయో?"

"అమ్మా, తను నిన్ను అలా అవమానపరుస్తుంటే సహించలేకపోయాను. నీ గురించి తనకేమి తెలుసు? నా హృదయంలో నీకు గల స్థానం ఏమిటో తనకు తెలుసుగదా!"

"నిదానంగా నచ్చచెప్పాలిగాని, ఇలా పశువులా ప్రవర్తించకూడదు నాయనా. నా పెంపకంలో ఏదో లోపం వుంది, కాబట్టే నిన్ను నీవు కంట్రోల్ చేసుకొనే శక్తి నీకు అబ్బలేదు."

"సారీ,... రియల్లీ సారీ మమ్మీ."

"సరేలే. అమ్మాయిని డాబామీదికి తీసికెళ్ళి వివరించు."


డాబామీద, చల్లని గాలి తగిలేసరికి ఇద్దరిలోనూ ఆవేశం తగ్గింది. తన ప్రవర్తనకు సిగ్గుతో పశ్చాత్తాపపడ్తున్నాడు గోపి. గౌరి చేతులను తన రెండుచేతులలో వుంచుకొని, "జరిగిందానికి నన్ను క్షమించు గౌరీ" అంటూ మృదువుగా తన పెదవులతో చెక్కిళ్ళను ముద్దాడాడు.

"ఇంతకు ముందే నీకు మా గురించి వివరించివుంటే నీలో ఈ అపోహకు తావుండేది కాదు."

"లేదండీ నేను కూడా తొందరపడ్డాను. మీరు రాలేదనే కంగారులో నేనేమి మాట్లాడానో నాకే తెలియదు." అంది గౌరి.

"నా చిన్నప్పటి సంగతి నాకు కొద్దిగా గుర్తుంది. చాలా విషయాలు పెద్దయ్యాక అమ్మ ద్వారా తెలిశాయి. ఒక్కటి మాత్రం గుర్తు. నాన్న నన్నెప్పుడు ఆప్యాయంగా చేరదీయడం గాని, ఎత్తుకోవడంకాని చేయలేదు. అపురూపంగా ఎప్పుడో ఓ మారు ఏరా బాగున్నావా? అన్నం తిన్నావా? అని పలుకరించేవారు. అసలు ఆయన ఇంటిలో ఎప్పుడు వుండేవారనీ? అర్ధరాత్రి రావడం, ప్రొద్దుట 10 దాకా పడుకొని, ఆ తర్వాత హడావిడిగ ఆఫీసుకు వెళ్ళడం.

అమ్మా, నాన్న ఆప్యాయంగా, ప్రేమగా వుండడం తనెప్పుడూ చూడలేదు. నేను పుట్టాక, వ్యాపారం చేయాలనుకొని తాతగారిని డబ్బు అడిగితే, ఆయన ఇవ్వలేదని, ఆ కోపం అమ్మ మీద చూపేవాడు. బైటి ఆడవారితో గడిపి, అమ్మను బాధపెట్టేవాడన్నమాట. అమ్మ ఎవరికీ చెప్పక తనలోనే దాచుకునేది. అర్ధరాత్రయినా ఇంటికొస్తున్నాడు కదా అని తృప్తిపడేది. ఇలానే జరుగుతుంటే సమస్యే లేకపోయేదేమో! కాని, అమ్మ సహనాన్ని, మౌనాన్ని సహించలేని నాన్న పరాయి స్త్రీలను ఇంటికే తీసుకొచ్చి ఆమె ఎదురుగా సరసాలాడేవాడు. నాన్న మారడనే నిర్ణయానికొచ్చాక, ఇలాంటి



# ఆదికవి వాల్మీకి ఎవరు?

మహాకవి వాల్మీకి మొదటి పేరు "అగ్నిశర్మ"గా వుండినదట. కొన్ని ఆధారాలు "రత్నాకరుడు" అన్న నామమును తెలుపుతున్నాయి. ఆదికవి వాల్మీకి ఎవరన్న విషయం ఇంతవరకూ స్పష్టంగా తేలలేదంటున్నారు పరిశోధకులు. జీవిత పూర్వార్థంలో దోపిడీ, దొంగతనాలకు, జంతువులను వేటాడు నైజమున్న కారణాన కొందరు వాల్మీకిని శూద్రుడుగా భావించటం జరిగింది. ఇలా లోకోక్తి కొనసాగింది. మొన్నీ మధ్య, అంటే రెండు సంవత్సరాల క్రితం ఉత్తర ప్రదేశ్ "బేసిక్ శిక్షాపరిషత్" 5వ తరగతి పుస్తకం అచ్చు వేసింది. ఆ పుస్తకం పేరు "భాషా కిరణ్." ఇందులో ఒక పాఠం "మహర్షి వాల్మీకి" అన్న దానిలో ఆయనను మొదట 'డాకూ' గా చిత్రీకరించారట! దీంతో వాల్మీకి సమాజం వారు తమ నిరసనను వ్యక్త పరిచారు. ఇది గమనించిన ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వము. "బేసిక్ శిక్షా విభాగం"లో పని చేయుచున్న పరిశోధకుల్ని "పాఠ్య పుస్తకంలో ప్రచురింపబడిన ఆ అంశానికి ఆధారాలేమిటో వెదకండ"ని ఆదేశించింది. వారు పరిశోధనానంతరం, జన్మతః వాల్మీకి బ్రాహ్మణుడని తేల్చివేశారు.

దీంతో ప్రభుత్వం ఇరకాటంలో పడింది. పరిశోధకులు సమర్పించిన వ్యాసం ప్రకారం వాల్మీకి జీవితాన్ని గురించి "అధ్యాత్మ రామాయణము" తర్వాత స్కంధపురాణంలో తెలియపరచబడింది. స్కంధపురాణాన్ననుసరించి వాల్మీకి మొదటిపేరు "అగ్నిశర్మ"ట! కొన్నిచోట్ల రత్నాకరుడని కూడా అన్నారు.

పూనాలోని "భారతీయ చరిత్ర పరిశోధనా సంస్థ"వారు మహోపాధ్యాయ, విద్యానిధి సిద్దేశ్వరశాస్త్రిగారి "ప్రాచీన చరిత్రకోశము" అన్న 832 పేజీల్లో గల అంశాన్ని బట్టి "ఆధ్యాత్మ



రామాయణం" ప్రకారం వాల్మీకి మొదట బ్రాహ్మణ వంశానికి చెందినవాడే అయినా, నిరంతర కిరాతక పనులవల్ల, దోపిడీ దొంగతనాలవల్ల బ్రాహ్మణత్వాన్ని కోల్పోయాడని తెలుపబడింది. 1964 లో ఈ గ్రంథం ప్రచురించబడింది. దానికి భూమిక రాసినవారు అప్పటి ఉప విద్యామంత్రి భక్తదర్శన్‌గారు.

తదనంతరం సప్తర్షుల ప్రేరణతో "మరా మరా" అని జపిస్తూ ఘోరమైన తపస్సు చేశాడట వాల్మీకి. కొంతకాలం తర్వాత వాల్మీకలు (చెదలు) వాల్మీకి శరీరాన్ని తమ వసతి గృహంగా మార్చుకున్నాయి. వాల్మీకి పుట్టలా మారిపోయాడు. దానిని చూసి ఋషులా అన్నారు:

"మునివరా! నీవు వాల్మీకివి!" (స్కంధ పురాణం 84-85)

"వల్మీకం నుండి వెలువడిన కారణంగా నీవు పునర్జన్మను పొందావు" (స్కంధపురాణం 86) అని.

"వాల్మీకి రామాయణంలోని ఉత్తరకాండలో మహర్షి వాల్మీకి, ప్రచేత ఋషికి పదవ పుత్రుడిగా వర్ణించబడ్డాడు. ఆధ్యాత్మిక రామాయణంలో కూడా ఆయన స్వయంగా ప్రచేత పుత్రునిగా చెప్పుకున్నాడు. (సందర్భము "హే రాఘవా! నేను ప్రజాపతి ప్రచేత పదవ కుమారుడను. నేనెప్పుడూ మిథ్యా భాషణము చేయను. దుర్జయ వీరులైన వీరిరువురు (లవ, కుశలు) మీ సంతానమే!"

పరిశోధక పత్రంతో పాటు, మరికొన్ని దస్తావేజులను కూడా పరిశోధకులు ప్రభుత్వానికి సమర్పించారు. ఎలాంటి ప్రమాదం వస్తుందోనన్న భయంతో ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఆ రిపోర్ట్‌ను ఎక్కడ దాచిందో ఇప్పటివరకూ ఎవరికీ తెలియదు.

**- డా. సి.వి. కొండయ్య**

---

కాలుష్య వాతావరణంలో నన్ను పెంచటం ఇష్టంలేక 5 ఏళ్ళున్న నన్ను తీసుకొని నాన్నను వదిలి వచ్చింది.

"అయ్యో! ఎంత పొరపాటుగా అర్థం చేసుకొన్నామండి మేము అత్తయ్యగారిని. మామగారి మాటలు విని మోసపోయాం. నా పెళ్ళి మీతో నిశ్చయమయ్యాక మేమందరం ఎంతో సంతోషించాం. ఈ కాలంలో, బుద్ధిమంతుడు, అందగాడు, లక్షణమైన ఉద్యోగం గల వరుడు, కానీ కట్నం లేకుండా చేసుకొంటున్నాడంటే నిజంగా ఆశ్చర్యపోయాం. అదృష్టవంతులం అని మురిసిపోయాం. అత్తయ్య గురించి అవాకులూ, చెవాకులూ పేలుతుంటే లోకులు కాకులు అనుకున్నాం. కాని మామగారు స్వయంగా వచ్చి చెబితే... కాబోలు" అనుకున్నాం.

"మరి పెళ్ళెందుకు ఆపలేదు."

"భలేవారండి. ఇంత మంచి సంబంధం ఎవరైనా మానుకొంటారా? పెళ్ళి అయ్యాక కూడా ఆవిడ వల్ల నేనెప్పుడూ ఇబ్బంది పడలేదు. ఆవిడ డిగ్నిఫైడ్‌గా ప్రవర్తించడం నాకెంతగానో నచ్చింది.

"మరి ఈవాళ అలా ఎలా అనగలిగావు?"

"నాకూ అదే ఆశ్చర్యంగా వుంది. ఆ టైమ్‌లో మామగారి దీనమైన ముఖం గుర్తుకొచ్చి దెయ్యం పట్టినట్లు అలా ప్రేలాపన చేశాననుకొంటాను."


కాసేపు మౌనం, తర్వాత గౌరి అడిగింది.

"మీ కథ మీరు ఇంటర్వెల్ వరకే చెప్పారు. మీరెలా పెరిగారు, మొదలైన విషయాలు చెప్పండి."

"తప్పకుండా చెబుతాను. ఎవరి ఆసరా కోరకుండా, ఒంటరి స్త్రీ, ఒక చిన్న బిడ్డతో ఈ ప్రపంచంలో గౌరవంగా ఎలా బ్రతికిందో ప్రతివారు తెలుసుకోవాలి. అమ్మకున్న ఆత్మ విశ్వాసం, ఆత్మ స్థైర్యం ఎంతమందికుంటుంది. ఒకరు ఏదో అనుకొంటారన్న భయం అమ్మ కెప్పుడూ లేదు. తను నమ్మిన దానిని చేయటానికి ఎప్పుడూ వెనకాడలేదు. ఆమె ధ్యేయం నన్ను పైకి తీసుకురావటమే! దానికోసం అన్నీ వదలటానికి సిద్ధపడింది. అమ్మ గ్రాడ్యుయేట్ అయినా, వెనకాడక ఒక బ్యాంక్‌లో అటెండర్‌గా చేరింది. తన శక్తి సామర్థ్యాలతో బ్యాంక్ ఎగ్జామ్‌కట్టి, క్లర్క్‌గా చేసి, అంచలంచెలుగా ప్రమోషన్స్ తెచ్చుకొని క్యాషియర్ అయింది. ఈ 20 సంవత్సరాలలో ఓవైపు నా చదువుసంధ్యలు, ఇంకోవైపు తన ఎగ్జామ్స్ రెంటినీ సమతూకంగా చూసుకొంది.

*(మిగతా 34వ పేజీలో చూడండి)*

## రజితాద్రికి రజనీ



అభిమానుల ఒత్తిడి కారణంగానూ, పి.ఎం.కె. నేత రాందాసు వర్గాలవారు 'బాబా' చిత్రం ప్రదర్శించకుండా అడ్డంకులు కల్గించడం మూలంగా, రజనీకాంత్ భా.జ.పా.కు ఓటేస్తానని అన్నారు. తన అభిమానులు వారిష్టమొచ్చిన వారికి ఓటు వేయవచ్చు అన్నారు. అయినా ఆవు చేలో మేస్తే దూడ గట్టున మేస్తుందా మరి! అందుకే రజనీ అభిమానులు భా.జా.పా. విజయానికి కృషి చేయాలని సంకల్పించారు. వాజ్‌పేయి అంటే అభిమానం గల రజనీ తన తరువాతి కార్యక్రమం కోసం వారం రోజులపాటు హిమాలయాలకు తరలి వెళ్ళారు. అక్కడే ఆయనకు మార్గదర్శకత్వం లభిస్తుందట!

## తుది మజిలీ

*(31వ పేజీ తరువాయి)*

చిన్నప్పటినుండి నా స్నెహితులు, చదువుకోవలసిన పుస్తకాలు, ఆటలు... ఒకటేమిటి అన్నిటా నాకు గైడెన్స్ ఇస్తూ ప్రోత్సహిస్తూ నన్నొక బ్యాంక్ ఆఫీసర్‌గా నిలబెట్టింది. తన జీవితాన్ని బిజీగా చేసుకొన్నందువల్ల, లోకుల సూటిపోటి మాటలకు దూరంగా వుంది.

నాకు ఉద్యోగమొచ్చాక నా కోరికపై తను వాలంటరీగా రిటైర్ అయింది. మా జీవితాలు నిలకడైనందుకు, ఇక నా పెళ్ళి విషయం మిగల్చడం ఎందుకని విద్య, వినయం, అంద చందం కలదానివని నిను ఎన్నుకొంది."

"అత్తగారి వ్యక్తిత్వం ముందు ఎవరూ సాటిరారు. అలాంటి అత్తగారిని ఎన్ని మాటలన్నాను. పాపిని, నాకు తగిన శిక్ష వేశారు మీరు."

"మనిషిలోని బలహీనత ఒక్కసారి మనచేత ఇష్టంలేని పని చేయిస్తుంది. అంతే!"

"క్రిందికెళ్దాం పదండి!"

వీళ్ళకోసమే ఎదురు చూస్తున్నారు ఆవిడ డైనింగ్ టేబిల్ మీద అన్నీ సర్ది.

"అయ్యో అత్తయ్య, మీ రెండుకివన్నీ చేశారు. నేను చేసేదాన్ని కదా!"

ఎవరు చేస్తే ఏముంది. అయినా ఇందులో నేను పడ్డ కష్టం ఏమిటి? నీవు చేసిన వంటకాలు తినటానికి సర్దాను అంతేగా."

"అత్తయ్యా నన్ను క్షమించమని అడగటానికి కూడా అర్హత నాకు లేదు. అయినా నన్ను, మీ కూతురు అనుకొని మన్నించండి."

కాళ్ళమీద పడబోయిన గౌరిని లేవనెత్తి "లేలే ఏమిటిది. చిన్న పిల్లలాగ, మనలో మనకేమిటి ఈ క్షమాపణలు? రండి భోజనం చేద్దాం. అప్పుడే 10 గంటలయింది చూడు."

భోజనం చేస్తుండగా పిడుగులాంటి వార్త- అదే తన నిర్ణయం చెప్పారు.

"గోపీ, రేపు నన్ను రైలెక్కించు నాయనా."

"ఎక్కడి కెళ్తున్నావమ్మా."

"నామీద కోపమా అత్తయ్యా."

"అబ్బే, ఎవరిమీదా ఏ అలకా లేదు. అసలెందుకుంటుంది చెప్పు. మీరు నాకు పరాయివారుకాదు కదా!"

"ఇంతకూ ఎక్కడికెళ్తున్నావో చెప్పావుకాదు. అలా నాలుగు వూళ్ళు తిరిగి వద్దామని వుందా? ఎక్కడెక్కడికెళ్తావో చెప్పు. అన్ని ఏర్పాట్లు చేశాక నింపాదిగా వెళ్దువుగాని."

"లేదు బాబూ! మీ నాన్న దగ్గరికి వెళ్తున్నాను. మీ నాన్నగారి ప్రభావం నీ మీద పడకూడదని, నిన్ను ఆయన నుంచి దూరం చేసి, ఉత్తమపౌరుడిగా తీర్చిదిద్దాను. ఒక్కటే తప్పుచేశాను. నీ బాగుచూసుకోవడంలో నీకు నాన్న గారి ప్రేమ లేకుండా చేశానేమో అని బాధపడ్తుంటాను అప్పుడప్పుడు."

"అలా ఎప్పటికి అనుకోకమ్మా! అమ్మ, నాన్న, దేవుడు, గురువు, స్నేహితుడు అన్నీ నీలోనే చూపించావు నాకు. నాన్న దగ్గరే వుండివుంటే, నేనెలా తయారయ్యేవాడినో! ఆయన నీడ నా మీద పడకుండా కాపాడిన దేవతవు. నీ నిర్ణయం ఏదైనా సరే అమలు పరుస్తానని మాట ఇస్తున్నాను."

"సంతోషం నాయనా, నీకు ఒక తోడు కలిపించాను. నా బాధ్యత తీరింది. నీకు నా అవసరంలేదు. కాని మీ నాన్నగారికి నా అవసరం వుండబట్టే అందరిలో అలా దీనంగా చెప్పుకొంటున్నారు తన బాధను. తన తప్పులకు పశ్చాత్తాపపడ్తున్నారు కదా!"

"అదేంటమ్మా నీ గురించి చెడుగా చెబుతున్నా నాన్నగారిని మన్నిస్తున్నావా?"

"అది మగవాడి అహంకారం బాబూ! తప్పు తమదైనా ఒప్పుకోలేని బలహీనత అది. ఎవరూ దిక్కులేక ఆయన అలా ఒంటరిగా పడివుండటం నేను సహించలేనురా. నా కర్తవ్యం నన్ను చేయనియ్. ఈ నా తుది మజిలీనైనా, లోకులచేత 'మంచి ఇల్లాలు' అని అనిపించుకొనే అవకాశాన్ని వదులుకోమంటావా? హిందూధర్మం చెబుతున్నట్టుగా, సుమంగళిగా ఆయన చేతిలో ప్రాణాలువదలి పుణ్యలోకాలకు వెళ్ళాలనివుందిరా."

"పాతతరంవాళ్ళలాగా మాట్లాడుతావేం అమ్మా."

"పాత, క్రొత్త అని కాదు. వేదాంతమూ కాదు. ఎవరి నమ్మకం వారిది."

"నీ ఇష్టం, కాని నేను వున్నానన్న సంగతి మాత్రం గుర్తుంచుకోమ్మా."

"ఎలా మరచిపోతానురా. మా చితికి నిప్పు పెట్టే కొడుకు నీవేకదా!"

"అలా మాట్లాడకండత్తయ్యా మీరు వెళ్ళడం దేనికి? మామగారినే ఇక్కడికి పిలిపిద్దాం."

వద్దమ్మా వద్దు. ఎక్కడ వుండవలసినవారు అక్కడనేవుండాలి. నా జీవితానికి ముగింపు ఏమిటా అని ప్రశ్నించుకొనే నాకు చక్కటి సమాధానం దొరికినందుకు ఎంతగానో సంతోషిస్తున్నాను."

"అత్తయ్యా!" బావురుమంది గౌరి. *

## జీవనమరణం



ప్రపంచాన్ని బిడ్డగా
ప్రేమించకు
ఆకాశం వైపు
భూమి వైపు
వ్యాపార భావంతో చూడకు
ఎందుకంటే
అవి నీకు విడని
స్నేహితులు గనక
వాటి పూర్ణత్వం
నీలోని అపూర్ణత్వం
లెక్కలోకి తీసుకోకు
ప్రకృతి లాలిస్తుంది
ఆనందడోలికల్లో ఊగిస్తుంది
మనసులోని మలినాల్ని తొలగించి
నీలో పూర్ణత్వాన్ని నింపుతుంది
అప్పుడు నిన్ను నవ్వుతూ
తన ఆనందలోకానికి ఆహ్వానిస్తుంది
అందుకనే ప్రకృతిని ప్రేమించు.

**- నేతి శివరామశర్మ**